నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
14 ఫిబ్రవరి 2024
పేజీలు 8




# ఐఐఐటీ హైదరాబాద్‌లో ప్రవేశాలు

**ఐఐఐటీ హైదరాబాద్.. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థగా పేరుగాంచింది. అంతేకాదు ఐఐటీలకు దీటుగా ప్లేస్‌మెంట్స్, రీసెర్చ్‌లో దూసుకు పోతుంది. జోసా కౌన్సెలింగ్‌లో ఈ సంస్థ పాల్గొనదు. కానీ జేఈఈ మెయిన్ స్కోర్ మాత్రం పరిగణనలోకి తీసుకుని ప్రవేశాలు కల్పిస్తుంది. అంతేకాకుండా స్పెషల్ చానల్, ఒలింపియాడ్, బోర్డు స్కోర్స్‌తో కూడా ప్రవేశాలు కల్పిస్తుంది. ప్రస్తుతం ఐఐఐటీ హైదరాబాద్‌లో అండర్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ద్వారా ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**






### ఐఐఐటీ హైదరాబాద్

- ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ). ఇది ఒక అటానమస్ యూనివర్సిటీ. నాన్ ప్రాఫిట్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (ఎన్-పీపీపీ) కింద దేశంలో ప్రారంభమైన మొదటి ఐఐఐటీ. 1998లో దీన్ని ప్రారంభించారు. మొత్తం 2145 మంది విద్యార్థులు, 108 మంది ఫ్యాకల్టీలు ఉన్నారు.
- యూజీ, పీజీ తదితర కోర్సులను ఈ సంస్థ ఆఫర్ చేస్తుంది.

### యూజీఈఈ

- అండర్‌గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (యూజీఈఈ)-2024
- ఈ ఎంట్రన్స్ ద్వారా డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాలు కల్పిస్తారు

### ప్రవేశాలు కల్పించే కోర్సులు

**ఈసీడీ**

- బీటెక్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్)+మాస్టర్ ఆఫ్ సైన్స్ బై రీసెర్చ్ (ఈసీఈ)
- సీట్ల సంఖ్య- 25

**సీఎస్‌డీ**

- బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్)+ ఎంఎస్ (సీఎస్ఈ) **సీట్ల సంఖ్య:** 35

**సీఎల్‌డీ**

- బీటెక్ (కంప్యూటర్ సైన్స్)+ ఎంఎస్ (కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్)

**సీట్ల సంఖ్య:** 15

**సీఎన్‌డీ**

- బీటెక్ (కంప్యూటర్ సైన్స్)+ఎంఎస్ (కంప్యూటేషనల్ నేచురల్ సైన్సెస్)

**సీట్ల సంఖ్య:** 15

**సీహెచ్‌డీ**

- బీటెక్ (కంప్యూటర్ సైన్స్)+ఎంఎస్ (కంప్యూటింగ్ అండ్ హ్యూమన్ సైన్సెస్)

**సీట్ల సంఖ్య:** 15

**నోట్:** పై కోర్సులన్నీ ఇంటిగ్రేటెడ్ బీటెక్, ఎంఎస్ కోర్సులు, కాలవ్యవధి ఐదేండ్లు

**అర్హతలు:** 2024, జూన్ నాటికి ఇంటర్ (ఎంపీసీ) ఉత్తీర్ణత

### పరీక్ష విధానం

- పరీక్షలో రెండు సెక్షన్లు ఉంటాయి

ఎ) ఎస్‌యూపీఆర్- సబ్జెక్ట్ ప్రొఫిషియన్సీ టెస్ట్- 60 నిమిషాలు

బి) ఆర్ఈఏపీ- రీసెర్చ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ - 120 నిమిషాలు

**షార్ట్‌లిస్టింగ్:** ఎస్‌యూపీఆర్ స్కోర్ ఆధారంగా అభ్యర్థులను ఫిల్టర్ చేస్తారు. ఆర్ఈఏపీ స్కోర్ ఆధారంగా ర్యాంక్ ఇస్తారు. అనంతరం ఇంటర్వ్యూకు షార్ట్‌లిస్ట్ చేస్తారు.

- రెండు సెక్షన్లలో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది.

**సిలబస్:** సీబీఎస్ఈ 11, 12 లెవల్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ నుంచి ప్రశ్నలు ఇస్తారు

### ఇంటర్వ్యూ

- ఎగ్జామ్‌లో వచ్చిన స్కోర్ ఆధారంగా ఇంటర్వ్యూకు షార్ట్‌లిస్ట్ చేస్తారు. తుది ఎంపిక ఇంటర్వ్యూ ఆధారంగా చేస్తారు.
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, వరంగల్

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 1
- **ఎంట్రన్స్ టెస్ట్:** మే 4
- **ఇంటర్వ్యూ తేదీ:** జూన్ 11, 13 (ఆన్‌లైన్‌లో)
- **పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్:**

UG Admissions
IIIT Hyderabad, Gachibowli
Hyderabad - 500 032
Email: ugadmissions@iiit.ac.in
Phone: +91 (40) 6653 1250
Phone: +91 (40) 6653 1337
Office timings: Monday to Saturday,
10 AM to 5 PM(IST).

## స్పెషల్ చానెల్ ఆఫ్ అడ్మిషన్ (ఎస్‌పీఈసీ)-2024

- ఈ చానెల్ ద్వారా బీటెక్‌లో ప్రవేశాలు కల్పిస్తారు
- ప్రవేశాలు కల్పించే కోర్సులు: బీటెక్ (ఈసీఈ)- 15 సీట్లు, బీటెక్ (సీఎస్ఈ)- 15 సీట్లు
- **అర్హతలు:** ఇంటర్ (ఎంపీసీ) ఉత్తీర్ణతతోపాటు..

ఎ) ఇంటిగ్రేటెడ్ సిక్స్ ఇయర్ 12+బీటెక్ (పదో తరగతి తర్వాత)లో నాల్గో సెమిస్టర్‌కు ఎన్‌రోల్ చదువుతున్నవారు

బి) జవహర్ నవోదయలో 6- 12 ఇంటర్ చదివినవారు

సి) ఉడాన్ స్కీం (సీబీఎస్ఈ ఫర్ గర్ల్స్) క్వాలిఫై అయిన వారు

**నోట్:** యూజీఈఈకి దరఖాస్తు చేసిన వారు దీనికి దరఖాస్తు చేయడానికి అర్హులు కారు.

### ఎగ్జామ్

- కంప్యూటర్ బేస్డ్ ఎంట్రన్స్ టెస్ట్ ఎగ్జామినేషన్‌ను ఐఐఐటీ హైదరాబాద్ నిర్వహిస్తుంది
- ఈ టెస్ట్‌లో సబ్జెక్ట్ ప్రొఫీషియన్సీని పరీక్షిస్తారు
- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది
- పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు
- ఈ పరీక్షలో వచ్చిన స్కోర్ ఆధారంగా అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు

**నోట్:** జేఈఈ మెయిన్ స్కోర్, డైరెక్ట్ అడ్మిషన్స్ ఫర్ స్టూడెంట్స్ అబ్రాడ్, లేటరల్ ఎంట్రీ ఎంట్రన్స్ ఎగ్జామ్, ఒలింపియాడ్ విన్నర్స్, బోర్డ్ స్కోర్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ప్రస్తుతానికి వీటికి సంబంధించి అప్లికేషన్ ప్రాసెస్ ప్రారంభం కాలేదు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

### ఇంటర్వ్యూ

- ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 1
- **ఎంట్రన్స్ టెస్ట్:** మే 4
- **ఇంటర్వ్యూ తేదీలు:** మే 24-25
- **వెబ్‌సైట్:** https://ugadmissions. iiit.ac.in/spec 2024/

కేశవపంతుల వేంకటేశ్వర శర్మ